## 33

# తీపు మరియు చేదు

## (10:1-4, 8-11)

అపాయకరమైన కాలాలను సంఘం ఎదుర్కొన్నప్పుడు, అది చేయవలసిందేమి? దాగ వెళ్లడమా? దేవుని జోక్యంకొరకు వేచి, వణకుచుండడమా? ఎవరిని అభ్యంతర పెట్టకుండ దాని సందేశాన్ని మృదువుగా చేయడమా? అపాయకరమైన కాలాల్లో సంఘం ధైర్యంగా ఉండాలి, బహిర్గతంగా కన్పించాలని 10, 11 అధ్యాయాలు ప్రకటిస్తున్నాయి. 11వ అధ్యాయంలోని యిద్దరు సాక్షుల ఉద్రేకపూరితమైన వరుస క్రమంలో, పర్యవసానాలు ఏమైనప్పటికి సంఘం వాక్యాన్ని ప్రకటించ సవాలు చేయబడింది.

ఆలాటి కష్టమైన సవాలును సంఘం ఎలా ఎదుర్కోగలదు? వాక్యాన్ని అభినందించుతూ అటు పిమ్మట తనదిగా చేసికొంటూ దాన్ని మనం ఎదుర్కోగలమని 10వ అధ్యాయం నొక్కి చెప్పుతుంది. మన గత పాఠం అభినందించడం మీదను; యిది సొంతం చేసికొనడం మీదను నొక్కి చెప్పబడుతుంది.

### వినతి (10:1-4, 8, 9)

10వ అధ్యాయం మొదటి ఏడు వచనాలు "ఒక బలిష్ఠుడైన దూతను" గూర్చియు "అతని చేతిలో తెరువబడిన చిన్న పుస్తకమును" గూర్చియు మనకు తెలిపాయి (1, 2 వచనాలు) ఈ చిన్న పుస్తకం దేవుని వద్దనుండి వచ్చిన వర్తమానం.

దూతనుండి దృష్టిని యోహాను వైపుకు 8వ వచనం మళ్లిస్తుంది: "అంతట పరలోకమునుండి నేను వినిన స్వరము మరల నాతో మాటలాడుచు ..." (8ఎ వ.). ఏడు ఉరుములు చెప్పిన దాన్ని దాఖలు చేయవద్దని ముందుగా అతనికి ఆదేశమిచ్చిన స్వరము యిదే (3, 4 వచనాలు). ఆ స్వరము అతనితో యిప్పుడు యిలా అంది, "నీవు వెళ్లి సముద్రముమీదను భూమిమీదను నిలిచియున్న ఆ దూత చేతిలో విప్పబడియున్న ఆ చిన్న పుస్తకమును తీసికొనుమని చెప్పుట వింటిని" (8బి వ.).[1]

గమనించుతున్న వాని పాత్రనుండి యోహాను తటాలున పాల్గొనేవాని స్థితికి నెట్టబడ్డాడు. నీవు ఒక ప్రదర్శనాన్ని చూస్తూ ఉండగా, వేదిక మీదికి పిలువబడితే ఎలా ఫీలౌతావో ఊహించి చూడు. ఆశ్చర్యము, ఉత్సాహము, ఒకవేళ భయము: అనే మిశ్రిత ఉద్వేగాలు నీకు రావచ్చు. యోహానుకు ఆలాటి రియాక్షన్ వచ్చియుండవచ్చు. అలా అతడు చేసియుంటే, అవి అతని వెనుకాడేలా చేసియుండవు. అతడిలా అన్నాడు, "నేను ఆ దూత యొద్దకు వెళ్లి – ఈ చిన్న పుస్తకము నాకిమ్మని అడుగగా" (9ఎ వ.).

దూత ప్రతి స్పందించాడు, "దాని తీసికొని తినివేయుము ..." (9బి వ.). తినివేయుము? "మనం పుస్తకాలను తినము! ఆయా స్థలాల్లో పెట్టి దుమ్ముకొట్టుకోనిస్తాం; అప్పుడప్పుడు వాటిని చదువుతాం కూడ; అయితే మనం వాటిని తినడం!" అనేది మన తొలి రియాక్షన్ అయ్యుంటుంది! కదా? వాస్తవానికి, నేడు మనం ఆలాటి ప్రయోగాలను చేస్తాం. మనం ఎంజాయ్ చేసే పుస్తకాన్ని "మింగివేసినట్టు" అంటుంటాం. Francis Bacon యిలా అన్నాడు, "కొన్ని పుస్తకాలను రుచి చూస్తాం, తక్కినవాటిని మింగివేయవలసి ఉంటుంది, యింకా కొన్ని నమలి ఆరిగించుకోవలసియుంటుంది."[2]

పుస్తకాన్ని "తినడమనే" వర్ణన యోహానుకు అసాధారణంగా ఉన్నట్టు కన్పించక పోవచ్చు. "నేనిచ్చుచున్న యీ గ్రంథమును ఆహారముగా తీసికొని దానితో నీ కడుపు నింపుకొనుమని ..." యెహెజ్కేలు ఆజ్ఞాపింపబడ్డాడు (యెహెజ్కేలు 3:1-3).[3] దేవుని మాటలను గూర్చి యిర్మీయా పలికినప్పుడు, "నీ మాటలు నాకు దొరకగా నేను వాటిని భుజించితిని ... నీ మాటలు నాకు సంతోషమును నా హృదయమునకు ఆనందమును కలుగజేయుచున్నవి" అని అన్నాడు (యిర్మీయా 15:16ఎ). వాక్యము తినవలసిన ఆహారంగా బైబిలు తరచుగా పోల్చుతూ ఉంటుంది (మత్తయి 4:4; 1 కొరింథీయులకు 3:1, 2; హెబ్రీయులకు 5:12-14; 1 పేతురు 2:2).

హెబ్రీయుల భావనలో, ఒక వ్యక్తి పుస్తకాన్ని "తిన్నాడంటే," దాని మాటలను రుచించాడని, దాని ఉపదేశాన్ని ఆశ్వాదించాడని, దాని సత్యాలను అతడు జీర్ణించు కున్నాడని అర్థమిస్తుంది. Robert Mulholland యిలా రాశాడు, "ఒకని జీవితంలో ఆచరణ సూత్రంగా అవి మారునట్టు ఆ చిత్రము దేవుని మాటలను పూర్తిగా పీల్చుకొన్నట్టుంది."[4] తన వ్యక్తిత్వంలో ఆ సందేశం ఒక భాగంగా మార్పు చెందేలా యోహాను ఆజ్ఞాపింపబడినట్టున్నాడు. దేవుని వర్తమానము, దేవుని వర్తమానికుని విడదీయ నొల్లపడదు.

నేటి సంఘానికున్న మహా గొప్ప అవసరతలలో ఒకటేమంటే - ప్రతి క్రైస్తవుడు దేవుని వాక్యాన్ని తనలో ఒక భాగంగా చేసికొనడమే. అప్పుడప్పుడు వాక్యాన్ని చవి చూడడం, లేదా వారానికి కొంచెం కొంచెంగా కొరుక్కొని తినడంవలన సాధింపబడదు. మనం వాక్యాన్ని "తినాలి!" అది మన మనస్సులో భాగమయ్యేంతవరకు దాన్ని మనం చదవాలి. మన హృదయాల్లో అది పేరుకుపోయేంతవరకు మనం దాన్ని పఠించాలి. మన ఆత్మలో అది భాగమయ్యేవరకు దాన్ని ధ్యానించాలి. మన జీవితాల్లో అది భాగంగా మారేవరకు దానికి లోబడాలి. అప్పుడు, అప్పుడు మాత్రమే, "క్రీస్తు వాక్యము [మనలో] సమృద్ధిగా నివసిస్తుంది" (కొలొస్సయులకు 3:16బి).

యోహాను ఆ పుస్తకాన్ని తినడానికి సిద్ధపడ్డాడు; దూత దాని పర్యవసానాన్ని గూర్చి అతనిని హెచ్చరించాడు: "అది నీ కడుపుకు చేదగును గాని నీ నోటికి తేనెవలె మధురముగా ఉండును" (9సి వ.).

"తేనెవలె మధురము" అనే ప్రయోగాన్ని గ్రహించడం దేవుని వాక్యాన్ని ప్రేమించేవారికి సమస్య కాదు. కీర్తన రచయిత యిలా అన్నాడు, "నీ వాక్యములు నా జిహ్వకు ఎంతో మధురములు అవి నా నోటికి తేనెకంటె తీపిగా నున్నవి" (కీర్తనలు 119:103; కీర్తనలు

19:10 కూడ చూడు).

మరోవైపు "అది నీ కడుపుకు చేదు"[5] అనే ప్రతిపాదన కొందరికి వింతగా తోచవచ్చు – కాని కొంత కాలంగా వాక్యాన్ని ఉపదేశించినవారికి తియ్యని చేదును అర్థం చేసికొనడంలో కష్టముండదని నిశ్చయంగా తెలుసు. వాక్యాన్ని ఉపదేశించడం, ప్రసంగించడం నీ ముఖానికి నవ్వు కలిగించవచ్చు, అయితే అది నీ కండ్లలోని కన్నీళ్లు కూడ తేవచ్చు.

యెహెజ్కేలు గ్రంథం ప్రకారం, తనకు యివ్వబడిన పుస్తకాన్ని యెహెజ్కేలు తినినప్పుడు, "అది తన నోటికి తేనెవలె మధురముగా ఉంది" (3:3); కాని ఆ పుస్తకము "మహా విలాపమును మనో దుఃఖమును రోదనమును" కలిగియున్నందున (2:10), ఆ ప్రవక్త బహుగా "వ్యాకులపడుటకు" ఎక్కువ కాలం పట్టలేదు (3:14). యిర్మీయా దేవుని వాక్యాన్ని తినినప్పుడు, అవి అతనికి "సంతోషమును, హృదయానికి ఆనందం" కలిగించిన మాట వాస్తవమే అయినా (యిర్మీయా 15:16); తరువాత, "దినమెల్ల యెహోవా మాట నాకు అవమానమునకును అపహాస్యమునకును హేతువాయెను" అని అతడు తెలిపాడు (యిర్మీయా 20:8).

యోహాను యొక్క తియ్యని చేదు సందేశానికి సంబంధించి, దాని "చేదు" వైపు ఏమి కూడియుంటుంది: (ఎ) పాపాన్ని బయటపెట్టడం అపొస్తలునికి అవసరమై ఉంటుందనేది వాస్తవం (9:21; 18:3)? (బి) మార్పు పొందనివారి శిక్షతో ఈ సందేశం సంబంధం ఉందనేది వాస్తవం (19:20; 20:10, 15)? (సి) ఎక్కువగా జనులు ఈ సందేశాన్ని నిరాకరిస్తారనేది వాస్తవం (9:20, 21; 16:11)? (డి) వర్తమానికుని హింసించుటవలన నరులు స్పందిస్తారనేది వాస్తవం (11:7; 12:17)? "పైన చెప్పినవన్నీ" అనేది నా జవాబు.

## స్పందన (10:10)

పుస్తకం తినడంలో ఉన్న పర్యవసానాన్ని ఎరిగియు యోహాను నిరుత్సాహపడలేదు. "అంతట నేను ఆ చిన్న పుస్తకమును దూత చేతిలోనుండి తీసికొని దానిని తినివేసితిని" (10ఎ వ.). (పేజీ 87 చూడు.) దూత చెప్పినట్టే ఫలితం వచ్చింది; "అది నా నోటికి తేనెవలె మధురముగా ఉండెను; గాని నేను దానిని తినివేసిన తరువాత నా కడుపుకు చేదాయెను" (10బి వ.).

విషాదకరంగా, తియ్యని చేదు సందేశాన్ని నేడు అనేకులు యిష్టపడరు. యెషయా కాలంలోని జనులవలె, "మృదువైన మాటలనే మాతో పలుకుడి" అని జనులు నేడు వర్తమానికులతో అంటారు (యెషయా 30:10సి; 2 తిమోతి 4:3 చూడు). అయినా, దేవుని నమ్మకమైన వర్తమానికులు ఏమి ప్రకటించాలో, ఏమి ప్రకటించ కూడదో అని ఎన్నిక చేసికొనే సౌఖ్యం కలిగియుండరు. "దేవుని సంకల్పమంతయు తెలుపకుండ" వారు ఏమియు దాచుకోరు (అపొస్తలుల కార్యములు 20:27); వారు "ఉపదేశించుచు ఖండించుచు," "గద్దించుచు" "బుద్ధి చెప్పుతూ" ఉంటారు (2 తిమోతి 4:2).

H. L. Ellison యిలా అన్నాడు, "సువార్తలో చేదుతనం ఉంది, దాన్ని వక్రంగా తిప్పకుండ తొలగించ వల్లపడదు."[6] పాపంచే ఒప్పింపబడేవరకు మనుష్యులు కృపకొరకు ఆశించరు. నశించిపోవడమంటే ఏమో ఎరిగేవరకు రక్షింపబడాలని వారు కోరుకొనరు. నరక యాతనలను గూర్చిన సత్యానికి వారు తెరువబడకుంటే పరలోక సంతోషాన్ని వారు నిజంగా అభినందించరు.

ప్రతి క్రైస్తవుడు దేవుని వాక్యాన్ని తనలో ఒక భాగంగా చేసికొనడం సంఘ అవసరతలలో ఒకటియని ముందుగానే నేను ప్రస్తావించాను. తియ్యదనంతో పాటు చేదును కూడ మనం అంగీకరించినప్పుడు మాత్రమే యిది జరుగగలదు. తీపిని మ్రింగి చేదును ఊసే హక్కును దేవుడు ఎవనికిని యివ్వలేదు. ఆయనను ఆనందింపజేయాలంటే, "దానినంతటిని తినాలి," దానినంతటిని అంగీకరించాలి, దానికంతటికి లోబడాలి.

## బాధ్యత (10:11)

యోహాను యొక్క ఆకలి తీర్చబడడానికి ఆ చిన్న పుస్తకాన్ని తినుమని అతడు చెప్పబడలేదు సరిగదా అతని మధ్యాహ్నపు అల్పాహారంగా అది యివ్వబడలేదు. ఆ తదుపరి పరిచర్యకు అతని సిద్ధపరచడానికే ఆ పుస్తకం తిననివ్వడం జరిగింది (10:9–11ను యెహెజ్కేలు 3:1, 4తో పోల్చి చూడు). అతడు చెప్పబడినట్టే,[7] అపొస్తలుడు ఆ పుస్తకాన్ని తినగా, "–నీవు ప్రజలను గూర్చియు, జనములను గూర్చియు, అనేకమంది రాజులను[8] గూర్చియు[9] మరల ప్రవచింప నగత్యమని" అతడు ఆదేశింపబడ్డాడు (11 వ.). యోహాను ప్రకటన మధ్య భాగానికి చేరుకున్నాడు ఇంకా రావలసినవి ఉన్నాయి. పుస్తకములోని తదుపరి భాగం "ప్రజలు, మరియు దేశాలు మరియు భాషలు మరియు రాజులను" గూర్చి ఎక్కువ వివరాలనిస్తుంది.

మరల ప్రవచించాలని యోహాను ఎందుకు చెప్పబడ్డాడు?[10] ప్రకటన రచించడమనే పనిని అతడు ముగించ ప్రోత్సహింపబడవచ్చు. మనిషిని అదిమి మాట రాక చేయు ఒక భయంకరమైన దర్శన స్థితిలో ప్రకటన ప్రపంచంలో గంటల తరబడి గడిపే ఒత్తిడిని నేను ఊహించలేను కూడ. ఒకవేళ ప్రోత్సాహం సహజమే కావచ్చు. పత్మాసులో తనవలె ఒంటరిగా చేయబడి, చురుకుగా పని చేసే తన సంవత్సరాలు గతించిపోయినట్టు అపొస్తలుడు తలంచియుండవచ్చు. ప్రకటనను ముగించిన తరువాత కూడ తాను చేయవలసిన పనియున్నట్టు అతడు తెలుసుకోవలసియుంది. కడకు, అతడు పత్మాసునుండి విడిపింపబడి తన కార్యకలాపాలను తిరిగి కొనసాగింపవచ్చు.[11]

ఈ ఆదేశం యోహానుకు యివ్వడంలో గల హేతువేమైయున్నా, యోహాను ఎదుట ఉంచబడిన పని తాను కోరుకునేది కాదు. *dei*నుండి తర్జుమా చేయబడిన 11వ వచనంలోని "must" అనేది "నైతిక ఆవశ్యకతను" సూచిస్తుంది. "ప్రజలకు జనములకు ఆయా భాషలు మాట్లాడువారికి రాజులకు అతడు తిరిగి ప్రవచింపవలసియుంది." తన పరిచర్య అతని సంతోషపరచుతుందని గాని, లేదా "నింపబడినట్టు అతడు ఫీలౌతాడని" గాని అది తెలుపలేదు, కాని అది అవసరమైనది అని అతడు సూచింపబడ్డాడు. దాని ఖరీదు ఎంతైనా వాక్యాన్ని

ప్రకటించడానికి యిష్టపడుతున్న యోహానువంటివారిని బట్టి దేవునికి స్తోత్రం!

11వ వచనంలోని ఆజ్ఞ యోహానువైపుకు మళ్లించబడింది గాని అది ప్రతి క్రైస్తవునికి వర్తింపబడచేయవచ్చు. సమస్త జనులకు వాక్యం తీసికొని వెళ్లే బాధ్యతను దేవుడు మన అందరిమీద ఉంచాడు (మత్తయి 28:19; మార్కు 16:15; లూకా 24:47). మనలో ప్రతి ఒక్కరు వాక్యాన్ని అభినందించాలని, వాక్యాన్ని తనకు సొంతం చేసికోవాలని, వాక్యాన్ని యితరులతో పంచుకోవాలని 10వ అధ్యాయం సవాలు చేస్తుంది.

నరుని జీవితంలో రెండు ప్రాముఖ్య దినాలున్నాయని: మొదటిది, తాను జన్మించిన దినం, రెండవది, తాను ఎందుకు జన్మించాడో తెలుసుకునే దినం అని ఒక వ్యక్తి అన్నాడు.[12] మన ఉనికికి ప్రాథమిక ఉద్దేశం దేవుని మహిమపరచడం (మత్తయి 5:16; 1 కొరింథీయులకు 6:20; 1 పేతురు 2:12; 4:16) – యిలా చేయడంలో ఒక ప్రాముఖ్యమైన విధానం యితరులకు దేవుని వాక్యం చెప్పడం అని బైబిలు ఉపదేశిస్తుంది.

## ముగింపు

తరువాత అధ్యాయం యొక్క ప్రాథమిక సందేశం దేవుని వాక్యాన్ని ప్రకటించడమనే సవాలు. ఆ సవాలును మనం ఎదుర్కొనక ముందు, ఆయన వాక్యము మనకు సర్వమై పోవాలి. ఇతరులతో దాన్ని మనం పంచుకోగలుగునట్లు ఆ వాక్యాన్ని మన సొంతం చేసికొనడానికి ఎంత కాలం గడుపుతున్నాం? అపాయకరమైన కాలంలో సంఘం సజీవంగా ఉండాలంటే, క్రైస్తవులు ఆ గ్రంథానికి దగ్గర కావలసినవారై ఉంటారు![13] అని 10వ అధ్యాయం తెలుపుతుంది.

---

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

"చేదైన తియ్యని సందేశం," "దేవుని వర్తమానికుడుగా ఉండడంలో సుఖ దుఃఖాలు," మరియు "ఎన్నడూ ముగింపబడని ఉద్యోగం" అనేవి ఈ పాఠానికి యితర పేర్లు.

---

సూచనలు

[1]దర్శనమందు యోహాను "పరలోకంలో" కాక (4:1) "భూమిమీద" ఉన్నట్టున్నాడు. భౌతికంగా కొనిపోబడకుండ యోహాను ఎక్కడైనా ఉండవచ్చు. [2]Francis Bacon, *Of Studies*, quoted in John Bartlett, *Bartlett's Familiar Quotations*, gen. ed. Justin Kaplan (Boston: Little, Brown and Co., 1992), 160. Bacon (1561–1626) ఇంగ్లీషు వ్యాస రచయిత, లాయర్, తాత్వికుడు, పరిపాలకుడు: "మరి కొన్నింటిని విషంలా వదలిపెట్టాలి." [3]యెహెజ్కేలు 2:8నుండి 3:14వరకు చదివి ప్రకటన 10తో పోల్చి చూడు. [4]M. Robert Mulholland, Jr., *Revelation: Holy Living in an Unholy World,* Francis Asbury Press Commentary, gen. ed. M. Robert Mulholland, Jr. (Grand Rapids, Mich.: Francis Asbury Press, 1990), 201. [5]"మ్రింగుటకు చేదైన మాత్ర" అని చెడుగు వార్తను గూర్చిన సామెత నేటికీ అమెరికాలో వాడుక. [6]H. L. Ellison, *1 Peter-Revelation*, Scripture Union Bible Study Books Series (Grand Rapids, Mich.: Wm.

B. Eerdmans Publishing Co., 1969), 63. [7]"అప్పుడు వారు ..." అని లేఖనమంది. "వారెవరో" మనకు నిశ్చయంగా తెలియదు. దూత, శబ్దం, లేక దేవుడును, గొర్రెపిల్లయు కావచ్చు. ఆ ప్రయోగం "అది నాకు చెప్పబడింది" అని అర్థం కావచ్చునని గ్రీకు పండితులంటారు. [8]పాఠంలో ముందుగా చూచినట్టు – "ప్రతి స్థలములోనుండు నరులు" అనే భావాన్ని ప్రకటనలో మరో చోట వాడబడింది (7:9; 11:9; 17:15 చూడు). ఇక్కడ ఒక ప్రాముఖ్యమైన మార్పు "tribes" అనబోయి "king" అని వాడబడింది. ప్రకటనలోని తరువాత భాగంలో రాజులకు సూచించినందున కాబోలు (17వ అధ్యాయం చూడు). [9]*Epi* అనే మాటకు ప్రాథమికంగా "పైన" అని అర్థం. ఆ మాటను "ముందు" అని తర్జుమా చేయాలని కొందరు పట్టుపడతారు. (KJV చూడు), అయితే సాధ్యమయ్యే అర్థం – "on, about, concerning" అన్నట్టు సూచిస్తుంది. NKJV దీన్ని "about" అంది. [10]ఆ మాటలు యోహాను పాఠకులకు ఎంతో యోహానుకు కూడ అలాగే ఉద్దేశింప బడ్డాయని కొందరు తలంచుతారు. ఎందుకంటె ప్రకటన రాయడానికి అపొస్తలుడు ఆదేశింపబడ్డాడు.

[11]పత్మాసు ద్వీపంనుండి యోహాను విడుదల పొందినమీదట జరిగించిన పనిని గూర్చి ఎన్నో ఊహలున్నాయి. ఎఫెసులో యౌవ్వనస్తులకు పాఠశాల ఉన్నట్టు, కొందరు ఆయన ప్రయాణంలో ఉన్నట్టు చెప్పుతారు. దైవప్రేరేపితం కాని రచనలు ఆయన ఆఖరి దినాలు ఎఫెసులో గడిపినట్టు చెప్పుతాయి, ఇంతకంటె ఎక్కువ విషయాలు తెలియదు. [12]Jim McGuiggan, *The Book of Revelation,* Looking Into the Bible Series (Lubbock, Tex.: International Biblical Resources, 1976), 106. [13]ఈ పాఠం ప్రసంగముగా ఉపయోగిస్తే, సువార్తను అంగీకరించుట "తీపు" అనే విషయాన్ని నిరాకరించుటలో "చేదు" అనే విషయాన్ని చర్చించుటకు ప్రజలను ఆహ్వానించు. మార్కు 16:15, 16 రక్షణను గూర్చి మాత్రం కాక, శిక్షణను గూర్చి కూడ మాట్లాడుతుంది. రోమా 6:23 దేవుని కృపను మాత్రమే కాక పాపమునకు జీతం మరణం కూడ చెప్పుతుంది. ప్రభువునకు విధేయులగుట ద్వారా "చేదును తగ్గించుకొని తీపుని అధికం" చేసుకోమని ప్రజలను ప్రోత్సహించు.

---

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. 10వ అధ్యాయం తొలి ఏడు వచనాలను రివ్యూ చేయి.
2. ఏ భావంతో మనం పుస్తకాన్ని "తింటాం"? దేవుని వాక్యాన్ని "తినడంలో" గుప్తమైనదేమి?
3. దేవుని సందేశం ఏ విషయంలో "తియ్యగా" ఉంటుంది? ఏ విషయంలో అది "చేదుగా" ఉంటుంది?
4. "తీపితో" పాటు "చేదును" కూడ మనం తీసికోవాలా?
5. ఆ పుస్తకాన్ని తిన్న తరువాత ఏమి చేయమని యోహాను చెప్పబడ్డాడు? మనం కూడ ఆలాటి ఆదేశాన్ని పొందామా?



**యోహాను పుస్తకమును తినుట (10:10ఎ)**